# సీఎం కేసీఆర్‌వి పగటి కలలు

## టోపీ పెట్టుకొని పిట్టల దొరలా మాట్లాడుతున్నడు: కిషన్ రెడ్డి

**న్యూఢిల్లీ, వెలుగు:**

బీఆర్ఎస్ అంటే కలల పార్టీ అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. కేసీఆర్ కుటుంబం రానున్న రోజుల్లో కలలు కనాలే తప్ప.. ఆ పార్టీని ప్రజలు గెలిపించరని చెప్పారు. ''కేసీఆర్ పగటి కలలు కంటున్నారు. టోపీ పెట్టుకొని పిట్టల దొరలా మాట్లాడుతున్నారు. కేసీఆర్ టోపీ చూసి, ఆయన మాటలు విని సభకు వచ్చిన ముఖ్య అతిథులే నవ్వుకుంటున్నారు'' అని అన్నారు. బుధవారం ఢిల్లీలో మీడియాతో కిషన్ రెడ్డి మాట్లాడారు. ఖమ్మం సభలో మాట్లాడిన నేతల్లో ఒక్కరు కూడా బీఆర్ఎస్ పేరు ఎత్తకపోవడం ఆ పార్టీ భవిష్యత్తుకు అద్దం పడుతోందని ఆయన అన్నారు. ''బీఆర్ఎస్ ను గెలిపిస్తే వెలుగు జిలుగులు తీసుకొస్తానని చెప్పిన కేసీఆర్ ను చూసి రాష్ట్ర ప్రజలు నవ్వుకుంటున్నారు. కేసీఆర్ రాష్ట్రాన్ని ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ చేసి భూ, ఇసుక, గ్రానైట్ మాఫియాగా మార్చిన విషయం అందరికీ తెలుసు. అందుకే వచ్చే ఎన్నికల్లో కల్వకుంట్ల కుటుంబాన్ని ఫాంహౌస్ కే పరిమితం చేయాలని ప్రజలు నిర్ణయించుకున్నారు. అయినప్పటికీ కేసీఆర్ ఊహాలోకంలో విహరించుకోవచ్చు. అన్ని రాష్ట్రాల నుంచి అడ్రస్ లేని నాయకులను పిలిచి బాధ్యతలు అప్పగించుకోవచ్చు'' అని విమర్శించారు.

**అవినీతిపై ధ్యాస ఉంటే మేకిన్ ఇండియా ఎట్ల కన్పిస్తది?**

ప్రధాని మోడీని కేసీఆర్ ఎంత విమర్శిస్తే, రాష్ట్రంలో బీజేపీకి అంత బలం పెరుగుతుందని కిషన్ రెడ్డి చెప్పారు. "మీ తిట్లే మాకు ఆశీర్వాదాలు. మోడీని మీరెంత ఎంత అవమానిస్తే, ఆయన గౌరవం అంత పెరుగుతుంది. బీజేపీని ఎంత తిడితే, పార్టీకి ప్రజలు అంత దగ్గరవుతారు" అని అన్నారు. కేసీఆర్ ఢిల్లీకి రావడానికి పీఎం సీటు ఖాళీగా లేదని, తెలంగాణలోనే సీఎం సీటు ఖాళీ కాబోతోందని చెప్పారు. "రాష్ట్రం నుంచి ప్రజలు తరిమేస్తారని భయపడే పీఎం చైర్ అంటూ కేసీఆర్ కొత్త రాగం ఎత్తుకున్నారు. దేశం ఎలాంటి ప్రమాదంలో లేదు. కల్వకుంట్ల కుటుంబంతో తెలంగాణనే ప్రమాదంలో ఉంది" అని అన్నారు. అధికార దాహం తప్ప వేరే లక్ష్యం లేని కేసీఆర్... దేశం లక్ష్యాన్ని కోల్పోయిందని విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మేకిన్ ఇండియాను జోకిన్ ఇండియా అంటూ కామెంట్ చేయడంపై మండిపడ్డారు. ''తొమ్మిదేండ్లుగా ప్రజలను మోసం చేస్తున్న కేసీఆర్ కు మళ్లీ అధికారం పొందాలనే ఆరాటం తప్ప.. దేశం, సమాజం కోసం ఏదో చేయాలనే తపన ఎంతమాత్రం లేదు. కరోనా టైమ్ లో మాస్కులు మొదలు ఎన్నో ఉత్పత్తులు దేశంలోనే తయారు చేసుకున్నం. విదేశాలకూ ఎగుమతి చేశాం. డిఫెన్స్ లో ఎగుమతులు రూ.14 వేల కోట్లకు పెరిగాయి. దేశీయంగా పామాయిల్ ఉత్పత్తిని పెంచేలా కేంద్రం ప్రోత్సాహకాలు అందిస్తోంది. అవినీతిపై ధ్యాస ఉన్న కేసీఆర్ కు ఇవన్నీ ఎలా కనిపిస్తాయి" అని విమర్శించారు.



ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతున్న కిషన్ రెడ్డి

- పీఎం సీటు ఖాళీ లేదు.. త్వరలో సీఎం సీటే ఖాళీ అయితది
- మోడీని ఎంత తిడితే రాష్ట్రంలో బీజేపీ బలం అంత పెరుగుతది
- కేసీఆర్‌కు అధికార దాహం తప్ప.. వేరే లక్ష్యం లేదని ఫైర్

**ఏపీ సీఎంతో దావత్ లు చేస్కుంట విమర్శలా?**

రెండు రాష్ట్రాల జల వివాదాలపై కేసీఆర్ మాట్లాడడం విడ్డూరంగా ఉందని కిషన్ రెడ్డి అన్నారు. "కృష్ణా జలాల సమస్యను పరిష్కరించేందుకు సమావేశాలకు హాజరు కావాలని కేంద్ర పిలిస్తే, కేసీఆర్ దుమ్మాలు కొట్టారు. ఏపీ సీఎంతో కలిసి విందు భోజనాలు చేయడానికి టైమ్ ఉంటుంది. కానీ మీటింగ్ కు మాత్రం ఉండదా? ఏపీ సీఎంతో దావత్ లు చేసుకునే కేసీఆర్.. ఇప్పుడు జల వివాదాలపై మాట్లాడడం విడ్డూరంగా ఉంది. ఇద్దరు సీఎంలు కలిసి మాట్లాడుకుంటే సమస్యలు పరిష్కారం అవుతాయి కదా" అని చెప్పారు. అసెట్ మానిటైజేషన్ కు, ప్రైవేటైజేషన్ కు తేడా ఉందని.. కేసీఆర్ అది తెలుసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం నెలకొందని, ఉద్యోగులకు టైమ్‌కు జీతాలిచ్చే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం ఇచ్చే ఉపాధి నిధులతోనే కాస్తో కూస్తో పంచాయతీల్లో అభివృద్ధి జరుగుతోందన్నారు.

### 24న రాష్ట్ర కార్యవర్గ మీటింగ్..

ఈ నెల 24న మహబూబ్ నగర్ జిల్లాలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరగనున్నట్లు కిషన్ రెడ్డి తెలిపారు. దీనికి పార్టీ రాష్ట్ర ఇన్ చార్జులు తరుణ్ చుగ్, సునీల్ బన్సల్, అర్వింద్ మీనన్, రాష్ట్ర కార్యవర్గ నేతలు హాజరవుతారని చెప్పారు.

ఆంధ్రప్రభ

# మీ తిట్లే మాకు దీవెనలు



- ఫామ్‌హౌస్, ప్రగతిభవన్‌లోనే వెలుగు జిలుగులు
- కొవిడ్ వ్యాక్సిన్, వందేభారత్ రైళ్లు మేక్ ఇన్ ఇండియా కాదా?
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కౌంటర్

**న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ:** ఖమ్మంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నిర్వహించిన సభ కేవలం బీజేపీని, ప్రధాని మోడీని తిట్టడానికే పెట్టినట్టుగా ఉందని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఢిల్లీలోని తన నివాసంలో బుధవారంనాడు కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ సహా ప్రతిపక్షాల తిట్లే ఆశీర్వాదంగా బీజేపీ బలోపేతమవుతోందన్నారు. బీజేపీని ఎంత తిడితే తెలంగాణ ప్రజలు అంత దగ్గరవుతారని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మొత్తంగా ఖమ్మం సభలో కేసీఆర్ సహా హాజరైన నేతల ప్రసంగాలు కొండను తవ్వి తొండను పట్టినట్టుగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. తొమ్మిదేళ్లు ప్రజలను కలవకుండా ఫాంహౌజ్‌కే పరిమితమైన కేసీఆర్ ఒక్క రోజు కూడా సెలవు పెట్టకుండా అహర్నిశలు దేశం కోసం కృషి చేస్తున్న ప్రధాని మోడీ గురించి మాట్లాడ్డం చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని అన్నారు. కేసీఆర్ తానొక ముఖ్యమంత్రి అన్న విషయం మరిచి దేశంపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయం కోసం బీజేపీని విమర్శిస్తే తప్పేమీ లేదని, కానీ దేశాన్ని కించపరిచేలా, తక్కువ చేసి చూపేలా మాట్లాడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సైనికుల స్థైర్యం దెబ్బతినేలా, వారిని కించపరిచేలా మాట్లాడారని గుర్తుచేస్తూ దేశాన్ని పాకిస్తాన్‌తో, అఫ్ఘనిస్తాన్ తాలిబన్లతో పోల్చడాన్ని దేశ ప్రజలు సహించరని కిషన్‌రెడ్డి అన్నారు.

మేకిన్ ఇండియా - జోక్ ఇన్ ఇండియా అంటూ ఎద్దేవా చేస్తున్న కేసీఆర్.. 2014తో పోల్చితే దేశంలో తయారీ రంగం ఎన్ని రెట్లు పెరిగిందో చూడాలని గణాంకాలతో సహా వివరించారు. ముఖ్యంగా కొవిడ్-19 సమయంలో ప్రపంచమంతటా ఉత్పాదకత నిలిచిపోగా భారత్ వృద్ధి పథంలో దూసుకెళ్లిందని అన్నారు. దేశంలో ఎక్కడా విద్యుత్ కొరత అన్నదే లేకుండా చేయడంలో కేంద్ర ప్రభుత్వానికే ముఖ్య పాత్ర అని తెలిపారు. 2014లో రక్షణ రంగ ఎగుమతులు రూ.900 కోట్లు ఉంటే అవి ఇప్పుడు రూ.15 వేల కోట్లకు పెరిగాయని, 75 దేశాలకు ఎగుమతులు జరుగుతున్నాయని కిషన్‌రెడ్డి వివరించారు. వందే భారత్ రైళ్లు, రైల్వేల్లో రక్షణ వ్యవస్థకోసం దేశీయ సాంకేతికతతో రూపొందించిన 'కవచ్ సిస్టమ్', హెచ్ఏఎల్ ఆధ్వర్యంలో హెలికాప్టర్లు వంటివెన్నో మేకిన్ ఇండియాలో వచ్చినవేనన్నారు. ప్రపంచస్థాయి సదుపాయాలతో దేశీయంగా 'వందే భారత్' రైళ్లను తయారు చేసి 100 రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చే దిశగా వెళ్తుంటే మేకిన్ ఇండియాపై జోకులు వేయడం కేసీఆర్ విజ్ఞతకే వదిలేస్తున్నానని తెలిపారు. అవినీతిలో కూరుకుపోయిన వ్యక్తికి మేకిన్ ఇండియా ఏం కనబడుతుందిలే అంటూ ఎద్దేవా చేశారు. అధికార దాహం తప్ప వేరే లక్ష్యంలేని కల్వకుంట్ల కుటుంబం.. దేశం లక్ష్యాన్ని కోల్పోయిం దని విమర్శలు చేయడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. 9 ఏళ్లుగా ప్రజలను మోసం చేస్తూ వస్తున్న ముఖ్య మంత్రి కేసీఆర్ అంతరాత్మ మళ్లీ అధికారం ఎలా పొందాలనేదే తప్ప దేశం, సమాజం కోసం ఎంత మాత్రం కాదని విమర్శించారు. కరోనా సమయంలో ఎన్-95 మాస్కుల దగ్గర్నుంచి పీపీఈ కిట్లు, ఆక్సిజన్ ప్లాంట్లు, ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్లు, వెంటిలేటర్లు.. చివరకు వాక్సిన్ కూడా మేకిన్ ఇండియాలో దేశీయంగా తయారు చేసుకున్నవేనని గుర్తుచేశారు. ఇతర దేశాల నుంచి పామాయిల్ దిగుమతులను తగ్గించుకునేందుకే దేశీయంగా పామాయిల్ ఉత్పత్తిని పెంచేలా కేంద్రం ప్రోత్సాహకాలు అందిస్తోందని కిషన్‌రెడ్డి వివరించారు. దేశప్రజల్లో అన్ని విషయాల్లో స్పష్టత ఉందని.. కేసీఆర్ కుటుంబమే కన్‌ఫ్యూజన్‌లో ఉండి దీన్ని ప్రజలపైకి నెట్టడం సరికాదన్నారు.

### సమావేశాలకు డుమ్మా కొట్టిందెవరు? జలవివాదాలు పరిష్కారం కాకుండా చేస్తున్నదెవరు?

జల వివాదాలను కేంద్రం పరిష్కరించడం లేదంటూ కేసీఆర్ మాట్లాడటం హాస్యాస్పదమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. కృష్ణా జలాల వివాదాన్ని పరిష్కరించేందుకు సమావేశానికి పిలిస్తే.. వాటికి రాకుండా డుమ్మాలు కొట్టి నింద కేంద్రం పైకి నెట్టేస్తున్నారని మండిపడ్డారు. సమావేశాలకు హాజరవడానికి సమయం దొరకని కేసీఆర్‌కు.. ఏపీ ముఖ్యమంత్రితో కలిసి విందుభోజనాలు చేయడానికి మాత్రం సమయం ఉంటుందా? అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణలో కేసీఆర్ అధికారంలోకి వచ్చాక ఆత్మహత్యలు ఏమాత్రం తగ్గలేదనే విష యాన్ని ఎన్‌సీఆర్‌బీ లెక్కలు స్పష్టం చేస్తున్నాయని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. దేశంలో ఆర్థిక వ్యవస్థ చిన్నా భిన్నమైందంటూ అర్థరహితమైన విమర్శలు చేస్తున్న కేసీఆర్.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దారుణంగా ఉన్న విష యాన్ని కప్పిపుచ్చుకునేందుకు ప్రయత్నిస్తున్నా రన్నారు. కనీసం ఒకటో తేదీన జీతాలు కూడా ఇవ్వలేని స్థితికి రాష్ట్రాన్ని నెట్టేశారన్నారు. చిన్న చిన్న కాంట్రాక్టర్లు కూడా తమ డబ్బులు రాక ధర్నా చేసే పరిస్థితి వచ్చిందని గుర్తుచేశారు. బీఆర్ఎస్‌ను గెలిపిస్తే రెండేళ్లో వెలుగు జిలుగులు తీసుకొస్తానని కేసీఆర్ చెప్పడం చూస్తుంటే తెలంగాణ ప్రజలు నవ్వుకుంటున్నారని తెలిపారు. కేంద్రం నిధులను పంచాయతీల ఖాతాల్లో వేస్తే దొంగడిజిటల్ కీలతో వాటిని కాజేసిన ఘనత సీఎం కేసీఆర్ అని ఆరోపించారు. ప్రజలు కేసీఆర్‌ను వచ్చే ఎన్నికల్లో ఓడించి ఆ కుటుంబాన్ని ఫాంహౌజ్‌కు పంపడం ఖాయమని కిషన్‌రెడ్డి అన్నారు.

(c) eenadu

ఈనాడు

# ప్రధానమంత్రి కుర్చీ ఖాళీగా లేదు

- తెలంగాణ ముఖ్యమంత్రి పీఠం ఖాళీ కాబోతోంది
- భారాసవి పగటి కలలు.. ప్రజామోదం ఉండబోదు
- కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి

ఈనాడు, దిల్లీ: భారాస ఓ కలల పార్టీ... కేసీఆర్ టుంబం పగటి కలలు కనడం తప్ప ఆ పార్టీకి జామోదం ఉండబోదని కేంద్ర పర్యాటక శాఖ ంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. ఖమ్మం సభలో ాటీ నుంచి వచ్చిన ఏ నేతా భారాస పేరును ఎత్త పోవడమే ఆ పార్టీ భవిష్యత్తును తెలియజేస్తుంద న్నారు. దిల్లీలోని తన అధికారిక నివాసంలో బుధ రం ఆయన విలేకరులతో మాట్లాడారు. ుఖ్యమంత్రి కేసీఆర్ మాటలు చూసి అతిథులుగా చ్చిన నేతలు నవ్వుకున్నారని ఎద్దేవా చేశారు. యన పెట్టే సభలకు భయపడబోమని, అన్ని ష్ట్రాల నుంచి ఆయస్ లేని నాయకులను పిలిచి ధ్యతలు అప్పగించుకోవచ్చన్నారు. భారాసను గెలి

...స్తానని కేసీఆర్ చెబుతుంటే తెలంగాణ ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు.

## దేశం ప్రమాదంలో లేదు..



కేసీఆర్ దిల్లీకి రావడానికి ప్రధానమంత్రి కుర్చీ ఖాళీగా లేదన్నారు. తెలంగాణలో ముఖ్యమంత్రి కుర్చీ ఖాళీ కాబోతోందని, తెలంగాణ నుంచి ప్రజలు తరిమేస్తారని భయపడిన కేసీఆర్ ప్రధానమంత్రి కుర్చీ అంటూ కొత్త అంశాన్ని తెరపైకి తెచ్చారని విమర్శించారు. కేసీఆర్ విమర్శిస్తున్నట్లు దేశం ప్రమాదంలో లేదని.. కల్వకుంట్ల కుటుంబంతో తెలంగాణ ప్రమాదంలో ఉందన్నారు. కొవిడ్ సమయంలో ఎన్-95 మాస్కులు, పీపీఈ కిట్లు, ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్లు, వెంటిలేటర్లు, టీకాలు కూడా దేశంలోనే తయారు చేసుకున్నామన్నారు. రక్షణ, దేశీయ సాంకేతికత, వందేభారత్ రైళ్లతో పాటు హెలికాప్టర్లు మేకిన్ ఇండియాలోనే వచ్చాయని తెలిపారు. దేశం మేకిన్ ఇండియాతో ఎంతో ప్రగతి సాధిస్తున్నా దాన్ని జోకిన్

...న్నారు. పామాయిల్ దిగుమతులు తగ్గించి దేశీయంగా ఉత్పత్తి పెంచేందుకు ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు తెలిపారు. జల వివాదాల పరిష్కార సమావేశానికి హాజరు కావాలని కేంద్ర ప్రభుత్వం పిలిస్తే వాటికి కేసీఆర్ డుమ్మా కొట్టారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు (ఏపీ, తెలంగాణ) దావతలు చేసుకుంటారని, అలానే ఇద్దరు ముఖ్యమంత్రులు కూర్చొని మాట్లాడుకుంటే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. నష్టాల్లో ఉన్న కంపెనీలను ప్రైవేటీకరించకుంటే ఆ భారమంతా ప్రజలపైన పడుతుందన్నారు. అందుకే ఎయిర్‌ఇండియా వంటి వాటిని ప్రైవేటుపరం చేశామని తెలిపారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో ఉందని, ఉద్యోగులకు మొదటి తేదీన జీతాలు ఇవ్వలేని స్థితికి తీసుకెళ్లారని మండిపడ్డారు. చిన్న గుత్తేదారులు బిల్లుల కోసం ధర్నాలు చేసే పరిస్థితి వచ్చిందన్నారు. పురుగుల భోజనం తినలేక హాస్టల్ విద్యార్థులు నిరసన తెలుపుతున్నారన్నారు. తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు ఏమాత్రం తగ్గలేదనే విషయాన్ని ఎన్సీఆర్బీ లెక్కలే చెబుతున్నాయన్నారు. ఉపాధి నిధులతోనే గ్రామాల్లో కొంత అభివృద్ధి పనులు సాగుతున్నాయన్నారు. కేసీఆర్ తిట్లే ప్రధానికి ఆశీర్వాదాలన్నారు. ఈ నెల 24న మహబూబ్‌నగర్‌లో భాజపా రాష్ట్ర కార్యవర్గ

# రాష్ట్రంలో దోచింది చాలక దేశంపై పడ్డారు

**సీఎం కేసీఆర్‌పై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ధ్వజం**

- దేశాన్ని, సైనికులను అవమానపరిచేలా కేసీఆర్ వ్యాఖ్యలంటూ ఫైర్
- దేశాన్ని పాకిస్తాన్, చైనాలతో పోల్చడం అలవాటుగా మారిందని విమర్శలు



సాక్షి, న్యూఢిల్లీ: రాష్ట్రంలో భూములు, ఇసుక, గ్రానైట్, లిక్కర్, సున్నపురాయి సహా తెలంగాణ సంపదనంతా దోచుకున్న కల్వకుంట్ల కుటుంబం అది చాలక ఇప్పుడు దేశంపై పడిందంటూ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన కుటుంబంపై కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. 'తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని కల్వకుంట్ల కుటుంబం ఖూనీ చేసింది. ప్రజలను బానిసలుగా చేసుకుంది. రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసింది. విచ్చలవిడి దోపిడీ చేస్తోంది. తెలంగాణను దోచుకున్న దోపిడీదారులు ఇప్పుడు నీతులు చెబుతున్నారు' అంటూ మండిపడ్డారు. బుధవారం ఢిల్లీలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఖమ్మం సభలో ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వంపై చేసిన విమర్శలకు కౌంటర్ ఇచ్చారు. మేకిన్ ఇండియాను జోకిన్ ఇండియా అంటూ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. కేవలం ప్రధాని మోదీని తిట్టేందుకు ఖమ్మం సభ పెట్టారన్నారు. సభలో మాట్లాడిన నేతలెవరూ బీఆర్ఎస్ గురించి మాట్లాడలేదని, కేవలం తమ భవిష్యత్ అంధకారంలో పడుతోందన్న ఆందోళనతోనే మాట్లాడారని చెప్పారు.

**దేశాన్ని అవమానించొద్దు...**

ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యాఖ్యలు దేశాన్ని అవమానించేలా ఉన్నాయని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. 'రాష్ట్ర ముఖ్యమంత్రిగా బీజేపీపై రాజకీయ విమర్శలు చేయండి. అంతే తప్పించి దేశాన్ని, దేశ సైనికులను, సమగ్రతను అవమానపరిచేలా మాట్లాడటం సరికాదు. దేశాన్ని పాకిస్తాన్, చైనా, శ్రీలంకలతో పోల్చడం కల్వకుంట్ల కుటుంబానికి అలవాటుగా మారింది. ఈ ధోరణిని మార్చుకోవాలి' అని కిషన్‌రెడ్డి సూచించారు. ప్రధాని మోదీ హయాంలో తెలంగాణ సహా దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో పరిశ్రమలు వచ్చాయని, వాణిజ్యం, సేవల రంగంలో అద్భుత పురోగతి సాధించిందని తెలిపారు. జల వివాదాలను కేంద్రం పరిష్కరించలేదంటూ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను తిప్పికొట్టారు. 'వివాదాల పరిష్కారం కోసం సమావేశాలు పెడితే చర్చలకు రారు. సమస్య పరిష్కారం కావాలన్న చిత్తశుద్ధి ఉండదు. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూర్చుంటే పరిష్కారం కాదా?' అని ప్రశ్నించారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు ఎయిరిండియా నష్టాల్లో కూరుకుపోయిందని, అప్పుడు ఉద్యోగులు భయంతో బతుకగా, ఇప్పుడే సంస్థ ఉద్యోగులు గుండెల మీద చేయి వేసుకొని నిద్రపోతున్నారని తెలిపారు.

**రాష్ట్రం దివాలా..ఆర్థిక పరిస్థితి అధోగతి..**

ఇక తెలంగాణలో ప్రస్తుతం ఒకటో తేదీన జీతాలు చెల్లించలేని పరిస్థితి నెలకొందని కిషన్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్రం దివాలా తీసిందని, ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. ఇచ్చిన హామీ మేరకు దళితబంధు, గిరిజనబంధులు, నిరుద్యోగ భృతి ఇవ్వడం లేదు కానీ మాటలు మాత్రం కోటలు దాటుతున్నాయన్నారు. రెండేళ్లలో వెలుగు జిలుగుల భారతం చేస్తామన్న మాటలపై స్పందిస్తూ, రాష్ట్రంలో కేసీఆర్ ఫాంహౌజ్‌లో తప్ప ఎక్కడా వెలుగులు లేవని కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు.

# రాష్ట్రంలో దోచింది చాలక దేశంపై పడ్డారు



తెలంగాణ సంపదనంతా దోచుకున్న కల్వకుంట్ల కుటుంబం అది చాలక ఇప్పుడు దేశంపై పడిందంటూ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన కుటుంబంపై కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేవలం ప్రధాని మోదీని తిట్టేందుకే ఖమ్మం సభ పెట్టారన్నారు. సభలో మాట్లాడిన నేతలెవరూ బీఆర్‌ఎస్ గురించి మాట్లాడలేదని, తమ భవిష్యత్ అంధకారంలో పడుతోందన్న ఆందోళనతోనే మాట్లాడారని ఎద్దేవా చేశారు.

# మోదీని తిట్టేందుకే సభ

- కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగానే
- కేసీఆర్ మాట్లాడుతుంటే నేతలు నవ్వుకున్నారు
- కల్వకుంట్ల కుటుంబంతో ప్రమాదం: కిషన్ రెడ్డి

[illegible]



ఏమిటనేది కేసీఆర్ చెప్పాలన్నారు. ఉద్యోగులకు జీతాలు కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వలేక పోతున్నారని.. రాష్ట్ర ఆర్థి స్థితి దివాలా తీసినట్లుగా ఉందని ఆరోపించారు. హైదరాబా దను ఇస్తాంబుల్ చేస్తా, వరంగల్‌ను లండన్ చేస్తా, కరీంనగ [illegible]